ఓ నేలతల్లీ నీకుమారుడు సుబ్బన్న కళ్ళల్లో వేడినీళ్ళుతిరిగిన సంగతి నువ్వుచూశావమ్మా ! ఓ నేలతల్లీ ఎంతఘుందమ్మా నీబిడ్డలకు ఈలాంటి అవమానాలు?

కోటీశ్వరుల దొంగమార్కెట్టులలో వర్తకనీతిప్రకారం తమ ఆత్మలకు విషం, మకిలీ, దుర్గంధము పూసుకొని మానవ జీవితకశ్మలంలో పందులకన్న అధ్వాన్నంగా, లుక లుక పురుగులకన్న నీచంగా ఓలాడినవారు ఆకాశంలో ఎగిరే అందమయినా పక్షులా తల్లీ ! ఈ ఆలోచనసుబ్బన్న హృదయంలో పుట్టుదామని ప్రయత్నించింది. కాని వాడు చదువుకోలేదు, వాడుకవిగాడు, ప్రభుత్వోద్యోగికాడు!

సుబ్బన్న వేడికంటినీరు తుడుచుకునేందుకు పైన కండువాఅన్నా లేదు. జుమారత్ బజారులో అమ్మేబట్టలు నేలసంబంధమైనబట్టలే. అవి ఇస్త్రీలు ఎరగవు- మా సుబ్బన్న చొక్కా చిరుగులతో ఇరవై ఏళ్ళ జీవి జీవితంతో, ఇరవై ఏళ్ళ చెమటలతో, మురికితో మానవజీవిత కష్టనిష్ఠూరాలతో చివికి చచ్చుదారాలపోగులైనపాత ! రెండణాలకుజుమారత్ బజారులో సుబ్బన్న కొన్నదే.

“ నేను పందిని సదువురాదు ! ” ఆరిక్షాను సుబ్బన్న ఆరిక్షా యజమానికి తిరిగి ఇచ్చేశాడు.

ఓ నేలతల్లీ ! గోలుకొండకుపోయేదారిలో పొలంలో నీ హృదయం పైన పండుకొని మా సుబ్బన్న వెక్కి వెక్కి ఏడ్చినసంగతి నీకు జ్ఞాపకం లేదూ ! ఓ నేలతల్లీ ! నీ మనస్సులో నిర్మలంగా ప్రత్యక్షంఅయ్యే ఉస్మాన్ సాగరులోనా నీ సుబ్బన్న చచ్చిపోదామని దిగాడు ? దిగినమాట వాస్తవమే ! ! మోకాలులోతుపుసోయాడు నడుంవరకు దిగాడు, రొమ్ము మునిగే

కులుదించి, మిల్లులు, పరిశ్రమలు పెట్టి నీబిడ్డల రక్తం త్రాగే కోటీశ్వరులు దొంగలు కారూ? వాళ్ళు దొరలు, యజమానులు, ఖామందులు, మాలిక్‌లు, జమీందారులు, సంస్థానాధీశ్వరులు, ఫోర్డులు, రాక్‌ఫెల్లరులు, బీవర్ బ్రూకులు చర్చిల్లులు, అమెరీలు, హిట్లరులు, ఫ్రాంకోలు, నవాబులు, జాగీరుదారులు, వారు దేవతాపుత్రులు నీ బిడ్డ సుబ్బన్న నేలపుత్రుడు.

సుబ్బన్న దొంగతనం చేయగలడా నేలతల్లీ? ఆతని యజమాని ఇంట్లో వెండిగిన్నె పోయిందే అనుకో! అది సుబ్బన్నకెందుకు? నీలోనుంచి ఉదయించిన మోదుగ, అడ్డ అరటి తామర, మఱ్ఱిఆకులలోతినే సుబ్బన్నకు వెండిగిన్నా? నేలతల్లీ! నీ గర్భంలోంచివచ్చిన వెండి, బంగారము, రేడియము ప్లాటినము దేవతలు లాక్కున్నారుకాదూ, అవన్నీ సత్యవంతులయిన నీబిడ్డలు కూలీలు, పొలంకాపులు, బిచ్చగాళ్ళు, గుంపులవాళ్ళు, అడవివాళ్ళు, ఊళ్ల బయట విసరవేయబడ్డవాళ్ళు, బట్టలుదికేవాళ్ళు, పాయిఖానా ఎత్తేవారు, కుండలు చేసేవారు, దేవతలముఖాలు నిష్కారంచేసేవాళ్లు వాళ్ళకందరికీ ఉపయోగించిననాడుకాదూ నీసొమ్ము నీకగడం!

నీసుబ్బన్న మాలిక్ ఇంట్లో వెండిగిన్నెపోగానే సుబ్బన్న తీశాడని అన్నారే, వారిహృదయం రాయికాదు, రప్పకాదు, కెమికల్ లేబరేటరీలో తయ్యారైన విషపుబాంబుగాని!

అల్లాఅంటే ఊరుపేరులేని నీ అనుగుకుమారుడైన సుబ్బన్నను వారేమంటున్నారో అర్థమయిందా నేలతల్లీ!

ఎన్ని దెబ్బలుకొట్టారు, వాళ్ళా దేవతలయిన పోలీసులూ! నీ సుబ్బన్నకు తిండేశుండా? ఒంటినిండా పడిన గాయాలకూ, ఆ గాయాలవల్లా, సెకి

